## :: “సుందరకాండ పఠనం” - శ్రీ త్యాగరాజ కృతి :: (04.12.2020)

(రాగం : శంకరాభరణము - గానం : శ్రీమతి యమ్. ఆముక్తమాల్యద సుషమ)

**01.** పల్లవి : రామ శ్రీరామ లాలీ । ఊగుచు ఘన ।
శ్యామ నను బ్రోవు లాలీ ॥ ॥ రామ శ్రీరామ ॥

**02.** చరణం : గాచి సేవింతు లాలీ । శేష తల్పమున ।
నూచి పాడుదు లాలీ । ఏ కాంతమున ।
దాచి పూజింతు లాలీ । ఏ వేళ నిన్ను ।
చూచుచుప్పొంగుదు లాలీ । ఓ వనమాలీ ॥ ॥ రామ శ్రీరామ ॥

**03.** చరణం : చాల పాలింతు లాలీ । మీగడ వెన్న ।
పాలు త్రాగింతు లాలీ । పరమైన వి ।
ద్యల నొసగుదూ లాలీ । శయ్యపై మల్లె ।
పూలు బరతు లాలీ । ఓ వనమాలీ ॥ ॥ రామ శ్రీరామ ॥

**04.** చరణం : వేద వేద్యమా లాలీ । కన్నులఁ జూడఁ ।
లేదయానిధీ లాలీ । నాదురమున నీ ।
పాదములుంచు లాలీ । శ్రీ త్యాగరాజ ।
మోదరూపమా లాలీ । ఓ వనమాలీ ॥ ॥ రామ శ్రీరామ ॥

\- - -